



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, మార్చి 26, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## మద్యం ఆదాయం ఎలా పెంచారో తెలుసు

### వేముల ప్రశ్నలకు మంత్రి జూపల్లి సమాధానం



## అసెంబ్లీకి ముట్టడికి యత్నించిన న్యాయవాదులు

::: అడ్డుకున్న పోలీసులు



## తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్‌సిగ్నల్

### మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు

### పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు

హైదరాబాద్,మార్చి25 : ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండందండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే

(మిగతా 2వ పేజీలో)



## మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్‌రావు సవాల్

::: తప్పుడు లెక్కలపై నిలదీత



## ఎస్‌ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం



## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం

::: విచారణ ఎప్రిల్ 2కు వాయిదా

న్యూఢిల్లీ,మార్చి25 : తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన

(మిగతా 2వ పేజీలో)

## భారీ అంబేద్కర్ విగ్రహం వద్ద గేట్లకు తాళాలా?

- దాన్ని టూరిజం సర్క్యూట్‌లో చేర్చలేదెందుకు?
- బీఆర్ఎస్ హయాంలో సాంస్కృతిక పునరుజ్జీవం
- తెలంగాణ భాష, యాసకు ప్రాణప్రతిష్ఠ చేసినం
- ఉద్యమ బిడ్డలు, కవులను చట్టసభలకు పంపినం
- ఫార్ములా ఈ-రేస్ రద్దుతోనే టెస్లా వెనక్కి వెళ్లింది



హైదరాబాద్, మార్చి 25 : 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ఎందుకు తాళాలు వేశారని? అంబేద్కర్‌ను ఎందుకు బందీగా ఉంచుతున్నారని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. ఆ విగ్రహాన్ని టూరిజం సర్క్యూట్‌లో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. 'ఏప్రిల్ 14న వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి అంబేద్కరిస్టులు వస్తున్నరు. అప్పుడైనా తెరుస్తారా? ఆ తాళాలు తీస్తరా? ఎందుకు అంబేద్కర్‌ను సంకెళ్లలో పెడుతున్నారో మంత్రి జూపల్లి కృష్ణారావు సూటిగా సమాధానం చెప్పాలి' అంటూ ధ్వజమెత్తారు. మంగళవారం అసెంబ్లీలో పర్యాటక రంగంపై జరిగిన చర్చలో మంత్రి జూపల్లి వ్యాఖ్యలకు కేటీఆర్ దీటుగా సమాధానమిచ్చారు. తెలంగాణ భాషకు, యాసకు ప్రాణప్రతిష్ట చేసింది కేసీఆర్ అని, 550 మంది కళాకారులతో సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేసి, వారిని

(మిగతా 2వ పేజీలో)

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు



సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక..

ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వెల్లడి





## పోలీసు విచారణకు రీతుచౌదరి గైర్హాజరు

::: కోర్టును ఆశ్రయించిన విష్ణుప్రియ

## 60 సంవత్సరాలుగా కుట్టుమిషన్‌పైనే ఆధారం!

# 74 సంవత్సరాల వయసులో బట్టలు కుడుతున్న అబ్దుల్ టైలర్ హమీద్



### 1965లో దసరాకు బనియన్ కుట్టుగూలి 25 పైసలు- గుండి జాకెట్ 20 పైసలు ఇదే ఆనాటి టైలర్ హమీద్ ఆదాయం

అబ్దుల్ టైలర్ హమీద్‌పై వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ స్పెషల్ స్టోరీ



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అబ్దుల్ హమీద్ 1965 సంవత్సరంలో టైలర్ గా ప్రస్థానం.! నాటి గ్రామ వాస్తవ్యులు గంట నాదం, చాంద్ పాషా దగ్గర టైలరింగ్ మెలుకువలు నేర్చుకొని టైలరింగ్ లో స్థిరపడ్డా అబ్దుల్ టైలర్ హమీద్ వారి మాటల్లో 1965-66 సంవత్సరంలో టైలరింగ్ నేర్చుకున్నాను. ఆ రోజుల్లో నారాయణపూర్ లో దసరా వస్తే నే బట్టలు కుట్టించుకునే వాళ్ళు ఆ రోజుల్లో దసరాకు బనీన్ కుడితే 25 పైసలు, మహిళలకు గుండి(రైక) జాకెట్ సాదా (రైక) జాకెట్ కుడితే 20 పైసలు చిన్నపిల్లలకు అంగీ లాగు కుడితే 8 రూపాయల తో తన టైలరింగ్ మొదలుపెట్టి, 1970-75లో జతకు 12 రూపాయలు తీసుకునేవాళ్లం, ఇలా కాలం గడుస్తున్న కొద్ది ధరలు పెరుగుతూ వస్తున్నాయి నేటికి 60 సంవత్సరాలుగా అదే టైలరింగ్ వృత్తిని నమ్ముకుని బతుకుతున్నానని అన్నారు

#### ఎంతోమంది మిత్రులని కోల్పోవడం బాధాకరం

అబ్దుల్ టైలర్ హమీద్ 1965- 66లో నారాయణపూర్ లో టైలరింగ్ లో ఉన్న మేర గురువయ్య, మేరీరప్ప, చాంద్ పాషా, నాతో పాటు టైలరింగ్ చేసేవాళ్లు గ్రామంలో మిత్రులు గోల్లూరి బుగ్గ రాములు, డాక్టర్ నారాయణ, యూసుఫ్, ముంతాజ్, బద్దుల పెంటయ్య, బల్గూరి పాపయ్య, బద్దుల సోమయ్య నా మిత్రులలో ఎంతోమంది తన తోటి వాళ్లు అందరూ తన కండ్ల ముందు చనిపోయారు చాలా బాధగా అనిపిస్తుంది

#### 60 సంవత్సరాలుగా టైలరింగ్ నే నమ్ముకుని బతుకుతున్నా

1965 నుంచి నేటికీ 2025 సంవత్సరంలో కూడా రంజాన్ మాసంలో డ్రెస్ కుడితే 800 వందల రూపాయలు తీసుకుంటున్నా నాకు 74 సంవత్సరాల వయసులో కూడా ఆ భగవంతుడి ఆశీస్సులతో నేటికీ బట్టలు కుడుతున్నానని తెలిపారు

#### టైలరింగ్ లో ఎంతోమందికి నేర్పించా వారికి ఉపాధి కల్పించాను

నా టైలరింగ్ వృత్తిలో ఎంతోమంది యువతకి ఉపాధి దొరుకుతుందని టైలరింగ్ నేర్పించ వారిలో ఉబ్బు రాములు, తులాల్ రెడ్డి, మోగుదాల శంకరయ్య, సుర్వి అంజయ్య, చాలామంది పేర్లు గుర్తుకు రావడం లేదు కానీ చాలామందికి నేర్పించాను వాళ్లు నన్ను ఇప్పటికీ కనిపిస్తే గురువుగా నన్ను అభిమానిస్తారు, ఆదరిస్తారని అన్నారు

#### నారాయణపూర్ అంటే నాకెంతో అభిమానం

#### ఏక్ మినర్ మజీద్ లో నమాజ్ చేయడం నాకెంతో ఇష్టం.!

సంస్థాన్ నారాయణపురం అంటే నాకెంతో ఇష్టం.! బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లానే కానీ ఎక్కడ ఉన్న కూడా నారాయణపూర్ అంటే నాకు ఎంతో ఇష్టం అన్నారు, పండుగలకు, పెండ్లిలకు ఫోన్ చేసిన నారాయణపూర్ వస్తున్నానని తెలిపారు నారాయణపూర్ వచ్చినప్పుడు ఏక్ మినార్ మజీద్ లో ప్రార్థనలు చేయడం నాకు ఎంతో ఇష్టమని తెలిపారు



# ర్యాకల శీనన్న సరిలేరు... నీకెవ్వరు!

## సామాజికవేత్తగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సేవలపై భువనగిరి మండల నాయకుల ప్రజావాణి!



**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం లో (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాలను, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, మండల మైనార్టీ ప్రజలకు, యువతకు క్రీడా స్ఫూర్తిని అందిస్తూ, వృద్ధులకు చేయూతగా, ఆలయాలకు, మసీదులకు రక్షణ ఏర్పాట్లు చేస్తూ, నిరుపేదల కుటుంబాల్లో ఆపద వస్తే ఆర్థిక సహాయాలు అందజేస్తూ, నేనున్నానంటూ భరోసానిస్తూ, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సేవలపై భువనగిరి మండల నాయకుల**



అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తాజ్ పూర్ గ్రామం నుంచి వచ్చే విద్యార్థిని విద్యార్థులకు రవాణా సౌకర్యం, వాహన సౌకర్యాలతో ఇబ్బంది పడుతున్న విద్యార్థిని విద్యార్థులకు తన సొంత ఖర్చులతో 2 వీలర్ సైకిల్ లను ప్రతి విద్యార్థికి అందజేసిన ఘనత ర్యాకల శీనన్న ఘనత అని అన్నారు, తల్లి లేదా తండ్రి కోల్పోయిన విద్యార్థిని విద్యార్థులకు చదువుకు దూరం కావద్దని వారి చదువుకు అండగా నిలుస్తూ నిరుపేదలకు విద్య బలమని బలంగా నమ్మి వారి చదువులకు నేనున్నానంటూ భరోసా ఇచ్చే భువనగిరి మండల ప్రభుత్వ పాఠశాలలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించే వ్యక్తి డాక్టర్ రాకల శ్రీనివాస్ అని అన్నారు

**- పల్లె పాటు రవికుమార్ అనంతరం గ్రామం బిఆర్ఎస్ నాయకులు**



మైనార్టీలకు అండగా (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. గ్రామంలోని మజీద్ ప్రాంతంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తూ, మజీద్ రక్షణకై సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తూ, ప్రతి రంజాన్ మాసంలో రంజాన్ తోఫా అందిస్తూ ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి మా మైనార్టీల కుటుంబంలో నిరుపేదలు చనిపోతే వారికి తక్షణ సహాయం కింద ఆర్థిక సహాయం అందజేస్తూ, గ్రామంలోని ప్రతి ఒక్కరు పేపర్ చదివి రాష్ట్ర దేశ రాజకీయాలపై అవగాహన, ఆరోగ్యం పలు సమాచారం తెలుసుకోవాలని ప్రతి ఇంటికి వార్త పత్రికలను అందించి, మా మైనార్టీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, నోట్ బుక్స్ అనేక రకాలుగా సహాయం చేస్తూ మా మైనార్టీల మన్ననలు పొందిన మహా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అని అన్నారు

**- యాకూబ్ మైనార్టీ నాయకులు తాజ్ పూర్ గ్రామం**



భువనగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి చదివే ప్రతి విద్యార్థి, విద్యార్థుల కు పై చదువుల కోసం ఏ కోర్స్ తీసుకోవాలి, భవిష్యత్తు ప్రణాళిక ఎలా ఉండాలి ఎలా చదవాలని ప్రతి విద్యార్థిని విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ బుక్లెట్ పుస్తకాలను ముద్రించి ప్రతి విద్యార్థికి అందించిన ఘనత ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ దని అన్నారు, భువనగిరి పట్టణానికి పదవ తరగతి పరీక్షా కేంద్రానికి సమయానికి వెళ్లడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో అది గమనించి, ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించిన ఘనత విద్యావేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ పండుగకు ముగ్గుల పోటీలు నిర్వహించి, ప్రతి మహిళకు చీర అందించి తాజ్ పూర్ గ్రామ మహిళలకు అన్నగా నిలిచాడని అన్నారు.

**- చింతల దేవేందర్ గౌడ్ నాగిరెడ్డిపల్లి గ్రామం**



భువనగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థి విద్యార్థులకు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కొండంత అండగా ఉంటారని అన్నారు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూతన పుట్టినరోజు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అంద చేస్తూ, పాఠశాల లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తూ. ఆర్ ఎస్ కే ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తారని అన్నారు మా మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని తెలిపారు

**- నాగపురి కృష్ణ, హనుమాపురం, బిఆర్ఎస్ నాయకులు**



ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సేవలు భువనగిరి మండల వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉంది అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో, గురుకుల పాఠశాలల్లో, సీలింగ్ ఫ్యాన్లు అందజేస్తూ, రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ఆర్థిక సహాయం అందిస్తూ, మండలంలోని గ్రామాల కులదైవాల పండుగలకు ఆలయాల అభివృద్ధికి ఆర్ ఎస్ కె ఫౌండేషన్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు, మండల వ్యాప్తంగా యువత లో క్రీడా నైపుణ్యం వెలుగు తీయడానికి ఎన్నో క్రీడలకు క్రీడా దుస్తులను, క్రీడా సామాగ్రిని అందజేస్తూ యువత క్రీడాకోటలో ఉద్యోగాలు సంపాదిస్తారని నమ్మకంతో క్రీడలకు అండగా నిలుస్తున్న ఆర్ ఎస్.కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**- జనగాం మహేష్, తుర్కాపూర్ గ్రామం, బిఆర్ఎస్ నాయకులు**

ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సేవలను కొనియాడుతున్న ప్రజలు,ఆపదుందని పిలిస్తే పలికే కలియుగ శ్రీనివాసుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భువనగిరి మండలంలోని ఏ నిరుపేద కుటుంబంలో ఆపదొచ్చిన ఆదుకునే గుణం నిరుపేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఆ కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాలకు తక్షణ సహాయం కింద 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తారని, గ్రామాలలో వృద్ధులు, రైతులు, ఎలాంటి ఆపదలో కనిపించిన ప్రతి వారిని ఆదుకునే గుణం ఉన్న నాయకుడు మా ర్యాకల శ్రీనివాస్ అని అన్నారు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సేవలు కులమతాలకతీతంగా నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని తెలిపారు

**ఆర్ ఎస్ కె ఫౌండేషన్ సభ్యులు బాత్క అశోక్ యాదవ్ అనాజిపురం గ్రామం**



# అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 25

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో మంగళవారం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా దేవస్థాన కమిటీ నిర్వహించారు. మంగళవారం స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, నవగ్రహ పూజ కార్యక్రమం నిర్వహించడం నిర్వహించారు. ఉదయం 10:30 కు స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమం దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి, 11:30 నిమిషాలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చింతల దామోదర్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మండల మరియు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, సుర్వి నర్సింహా గౌడ్, పాల్గొని స్వామివార్లకు కన్యాదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం,ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి, ఊదరి శ్యాంసుందర్, ఉష్కాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్, కోశాధికారి కానుగు శేఖర్ ముదిరాజ్ సహాయ కార్యదర్శి తొర్పునూరి మల్లేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి తూర్పునూరి నరసింహ గౌడ్, ఆరుట్ల లింగస్వామి, సంస్కృతిక కార్యదర్శులు ఎలుక రాజు మల్లేష్ , గట్టు పవన్, కార్యవర్గ సభ్యులు ఉదరి యాదయ్య, అనంతుల నరసింహ, నకిరేకంటి శ్రీశైలం, చెవ్వగొని మహేష్, చామకూర రాజయ్య, బడుగు పద్మ, ఉయ్యాల పల్లవి, ఎదునోజు చంద్రశేఖర్ చారి, ధర్మకర్తలు బత్తుల శ్రీశైలం గౌడ్, బోయ రామచంద్రం బడుగు మాణిక్యం పాలడుగు వెంకన్న, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఊదరి మారయ్య, గౌరవ సలహాదారులు చింతల దామోదర్ రెడ్డి, చిక్క నరసింహ, నాంపల్లి శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, దాచపల్లి రాజు, నల్ల గణేష్, ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకి ఉద్యోగ అవకాశాల కల్పన ధ్యేయం

**- వివిధ రంగాలకు చెందిన 68 రకాల కంపెనీలు**

**- జాబ్ మేళాకి 2500 మందికి పైగా నిరుద్యోగ యువత హాజరు ఎంపికైన**

**- 230 మంది అభ్యర్థులకు తక్షణమే జైనింగ్ లెటర్ అందజేత.**

**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,**

**టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**







కల్వకుర్తి మార్చ్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా విజయవంతమైన సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగావకాశాలు కల్పనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామనినియోజకవర్గంలో దాదాపు పదివేల మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు అందించేందుకు కృషి చేస్తున్నామని, మంగళవారం జాబ్ మేళాలో 2500 మందికి పైగా నిరుద్యోగులు పాల్గొనగా వారికి వివిధ రంగాలకు చెందిన 68 రకాల కంపెనీల ప్రతినిధులు పాల్గొనడం జరిగిందని,జాబ్ మేళ కార్యక్రమంలో భాగంగాదాదాపు 230 మందికి పైగా అభ్యర్థులకు తక్షణమే ఆఫర్ లెటర్స్ అందించడం జరిగిందని,మన కల్వకుర్తి ప్రాంత యువతకోసమై ప్రతి సంవత్సరం కూడా సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేశారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులందరికి ప్రత్యేకంగా శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి సుభాషిణి మరియుఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా.

**నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ముందుకెళు**

**_న్నాం...ఐక్యత ఫౌండేషన్ చైర్మన్**

**టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ :జాబ్ మేళాలో పాల్గొన్న వివిధ రంగాలకు చెందిన68 రకాల కంపెనీలు..జాబ్ మేళాకి 2500 మందికి పైగా నిరుద్యోగ యువత హాజరవ్వగా...ఉద్యోగాలకు ఎంపికైన 230 మంది అభ్యర్థులకు తక్షణమే ఆఫర్ లెటర్స్ అందజేయడం జరిగింది . కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా విజయవంతమైంది..ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పనే ధ్యేయంగా ముందుకువెళ్తున్నామని, నియోజకవర్గంలో దాదాపు పదివేల మందిక ి పైగా యువతకు ఉద్యోగాల అవకాశాలు అందించేందుకు ప్రతిదినం పని చేస్తున్నామని,బి జాబ్ మేళాలో 2500 మందికిపైగా నిరుద్యోగులు పాల్గొనగా వారికివివిధ రంగాలకు చెందిన 68 రకాల కంపెనీల ప్రతినిధులు పాల్గొనడం జరిగిందని,ఈరోజు జరిగిన జాబ్ మేళ కార్యక్రమంలో భాగంగాదాదాపు 230 మందికి పైగా అభ్యర్థులకు తక్షణమే ఆఫర్ లెటర్స్ అందించడం జరిగిందని,మన కల్వకుర్తి ప్రాంత యువతకోసమై ప్రతి సంవత్సరం కూడా సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేస్తూ, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులందరికి ప్రత్యేకంగా శుభాకంక్షలు తెలియజేశారు...బిఈ కార్యక్రమంలో.. .ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి సుభాషిణి మరియు ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్టేస్ట్ చెస్ మేట్ లో నోబుల్ బుక్

# వరల్డ్ రికార్డు కార్తికేయ సాధించడం మిర్యాలగూడకు గర్వకారణం

**ప్రపంచ స్థాయిలో చెస్ గ్రాండ్ మాస్టర్ గా కార్తికేయ ఎదగాలి**

**కోచ్ మాశెట్టి దివ్యశ్రీ తల్లిదండ్రులు మహేష్ చంద్రకళను అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**



మిర్యాలగూడ, మార్చి 25:-( వార్త మిర్రర్)

ఫాస్టస్ట్ చెస్ మేట్లో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గుండా కార్తికేయ సాధించడం తెలంగాణకే గాక మిర్యాలగూడ నియోజకవర్గానికే గర్వకారణం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాస్టర్ గుండా కార్తికేయ, తల్లిదండ్రులు మహా టీవీ రిపోర్టర్ మహేష్ చంద్రకళ,కోచ్ మాశెట్టి దివ్యశ్రీలను అభినందించి స్వీట్లు తినిపించారు. తెలుగు రాష్ట్రాల్లోనే నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన కార్తికేయ, ఫాస్టస్ట్ చెస్ మేట్లో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన నారా దేవాన్ష్ 11.59 నిమిషాలరికార్డును బ్రేక్ చేస్తూ కేవలం 9 నిమిషాల 41 సెకండ్లలో కార్తికేయ సరికొత్త ప్రపంచ రికార్డు చెస్ లో నెలకొల్పడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారమన్నారు. 10 సంవత్సరాల మాస్టర్ కార్తికేయ చెస్ లో నూతన రికార్డు సృష్టించి నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సాదించడం అభినందనీయమన్నారు. కార్తికేయ మేధో వికాసానికి పదును పెడుతూ ప్రపంచ రికార్డును నెలకొల్పటం సంతోషకరమన్నారు. రాబోయే రోజులలో కార్తికేయ, ప్రపంచ స్థాయి గ్రాండ్ మాస్టర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డైమండ్ చెస్ అకాడమీ కోచ్, అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీని ప్రత్యేకంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ అభినందించారు. కార్యక్రమంలో డైమండ్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు లయన్ డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మహబూబ్ అలీ బెజ్జం సాయి, జర్నలిస్టులు ఖాజ హమీదుద్దీన్, ఎండి.అస్లాం, ప్రభ వెంకన్న, అయూబ్, మంద సైదులు, రాంప్రసాద్, మనోజ్, వేణురెడ్డి, నక్క శ్రీనివాస్, జయరాజ్, నాగేందర్ పాల్గొన్నారు.

# కాలేజ్ ఆఫ్ సైన్స్ కళాశాల అంతర్జాతీయ సదస్సుకు హాజరుకానున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 25....ఉస్మానియా విశ్వవిద్యాలయ సైన్స్ కళాశాలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రానున్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ఫిజిక్స్ విభాగం నిర్వహించనున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును ఆయన ప్రారంభింస్తారు. "ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్ ఫర్ సొసైటల్ అప్లికేషన్" అనే అంశంపై జరిగే సదస్సును ఉదయం పదిన్నర గంటలకు గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం అధ్యక్షత వహిస్తారు. ఇంటర్నేషనల్ అడ్వాన్స్ రీసెర్చ్ సెంటర్, హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. విజయ్, ఆటమిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్ ప్లోరేషన్ అండ్ రీసెర్చ్ , హైదరాబాద్ డైరెక్టర్ ధీరజ్ పాండే ముఖ్య అతిథులుగా పాల్గొంటారని కార్యక్రమ నిర్వాహకులు, ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. మూడు రోజుల పాటు దేశంలోని ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు పాల్గొని ఈ సదస్సులో ప్రసంగించనున్నారు.



## దాశవ్వకు పింఛన్ ఇప్పించేందుకు అధికారులు కృషి చేయాలి

## స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు దాశవ్వ ఆరోగ్యం బాగాలేక మూడు నెలల పాటు వృద్ధాప్య పింఛన్ తీసుకోలేదు. దీంతో గత సంవత్సరం ఆగస్టు నుండి 8 నెలలపాటు వృద్ధాప్య పింఛన్ నిలిచిపోయింది. పింఛన్ రాకపోవడంతో వృద్ధురాలు దాశవ్వ తీవ్ర ఇబ్బందులు పడుతుంది. విషయం తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ దాశవ్వకు రూ.5000/ వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ అధికారులు దాశవ్వకు పింఛన్ అందించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు గుండమల్ల సతీష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, భగీరథ ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్, బిఆర్ఎస్ నాయకులు రసాల వెంకటేష్ సాగర్, ఉప్పల శ్రీను, పేరా రమేష్ పాల్గొన్నారు.



## ఫోటో సిపిఆర్ పై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

## ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలి

## -డా. సూర్య

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 25

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే బాధ్యతగా స్పందించి తోటి వ్యక్తుల ప్రాణాలను కాపాడి ప్రాణ దాతలు కావాలని కరీంనగర్, నగునూరు ప్రతిమ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సూర్య అన్నారు.జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెూమ్ ఎయిడ్ హెల్త్ నర్సింగ్ కోర్స్, టైలరింగ్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతి,యువకులకు చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో సి.పి.ఆర్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ సూర్య,ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మహేష్ మాట్లాడుతూ... రోడ్డు పై వాహనాలు నడిపే క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి వాహన దారులు ప్రమాదాలు జరిగిన వెంటనే బాధ్యతగా స్పందించి 108 అంబులెన్స్ కి సమాచారం ఇవ్వాలని, సకాలంలో దగ్గరలోని హాస్పటల్ కి తరలించి ప్రాణాలను కాపాడాలని కోరారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తులకు,అకస్మాత్తుగా గుండె పోటు వచ్చినప్పుడు ప్రథమ చికిత్సగా ప్రతి ఒక్కరికి సి.పి.ఆర్ పైన అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్లు నాగిరెడ్డి రఘుపతి, శ్యామల, పలు కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతీ, యువకులు పాల్గొన్నారు.



## ఘనంగా సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు

ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి వో వో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అమంగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు శ్రీనివాస్ రెడ్డి ఐక్యత పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## యువత ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలి

## -జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్ సి కె. మధుసూదన్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 25

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, హెూమ్ ఎయిడ్ హెల్త్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతి, యువకులకు ఆర్థిక అక్షరాస్యత మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే అన్ని రకాల పథకాలు, రుణాలు, బీమా సదుపాయాలపై యువత అవగాహన కలిగి ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి కోట మధుసూదన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ..బ్యాంకులు తక్కువ వడ్డీకే రుణాలను అందిస్తాయని ఆన్లైన్ ఆప్ లను నమ్మి యువత మోసపోవద్దని, చిన్న తరహా, స్వయం ఉపాధి రంగాల్లో శిక్షణ పొందిన యువతి, యువకులు ముద్ర వంటి బ్యాంక్ లోన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జన సురక్ష, పీఎం విశ్వకర్మ,ముద్ర,పీఎంఈజీపీ, పీఎం జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన, పీఎం ఎఫ్ఎంఈ, రాజీవ్ యువ వికాస్ వంటి పథకాలను వినియోగించుకుని రుణాలు పొంది వాటిని సక్రమంగా వినియోగించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అర్హులైన వారు రుణాలు పొంది ప్రభుత్వాలు అందించు వివిధ రకాల బీమా సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ సిరిమల్లె నరేష్, జిఎంఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ మహేష్, జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి, జిఎంఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించి, 6 గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు పరచాలి.

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ మార్చి 25:-( వార్త మిర్రర్) సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల మొత్తం అన్ని గ్రామాల్లో, పట్టణ వార్డులలో, ప్రజా పోరు కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కారం కోసం మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ ఎన్. హరిబాబుకు వినతిపత్రం సమర్పించారు. ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయడం జరగలేదని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా తక్షణమే అర్హులైన పేదల అందరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మిర్యాలగూడ పట్టణంలో ఆలగడప, కొత్తగూడెం, లావుడితండాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అందించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇళ్ల స్థలాలు లేని వాని పేదవాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రభుత్వ ఇల్లు స్థలాలను కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో హామీ ఇచ్చినటువంటి ఆత్మీయ భరోసా కార్యక్రమాన్ని భూమి లేని పేదలకు అందరికీ అందించాలని అందులో ఎటువంటి నిబంధనలను విధించరాదని వారు కోరారు. ఇంకా రాష్ట్రంలో రుణమాఫీ, రైతు భరోసా పడనటువంటి రైతులు చాలామంది ఉన్నారని ఏకకాలంలో వారందరికీ రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకపోతే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు చెప్పారు. ప్రస్తుత ఎండాకాలం సీజన్లో వరి ధాన్యం అమ్ముతున్న రైతాంగానికి గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని తక్షణమే ప్రతి రైతుకు కింటాకు 2,800 గిట్టుబాటు ధర ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు చేయాలని ప్రతి ఇంటికి ప్రతి సంక్షేమ పథకం అందాలని అందులో



ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదన్నారు. పట్టణంలో డ్రైనేజ్ సమస్య ఎన్నో సంవత్సరాల నుండి పట్టిపీడిస్తుందని వాటిని వెంటనే పరిష్కారం చేయడం కోసం అధికార యంత్రాంగం మొత్తం కృషి చేయాలని కోరారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలవడుతున్న విషవాయువులు వలన చుట్టుపక్కల గ్రామాల వాళ్ళు తీవ్రమైన ఇబ్బంది పడ్డమే కాకుండా అనారోగ్యాల బారిన పడుతున్నారని దాని పరిష్కారం చేయడం కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు అధికారులు డంపింగ్ యార్డ్ ను సందర్శించి దానికి పరిష్కారం మార్గాన్ని కనుక్కోవాలని వారు సూచించారు. మిర్యాలగూడ పట్టణంలో బస్తి దవఖాన ఏర్పాటు చేసి ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు అందించాలన్నారు.సమావేశంలో సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు వేరే పల్లి వెంకటేశ్వర్లు సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతమ్రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు, గాదే పద్మమ్మ, తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణరావు, పిల్లుట్ల సైదులు, కోడిరెక్క మల్లయ్య, కందుకూరు రమేష్ బాబు, కన్నెగంటి రామకృష్ణ, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, నగేష్, ఆశీర్వాదం, అరుణ, వస్కుల సూర్యం, అప్పారావు, కొనరెడ్డి వెంకటరెడ్డి, జ్యోతి, కరీం పాల్గొన్నారు

# ఆంధ్రకు అక్రమ రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యం ముఠా సభ్యుల అరెస్టు

### లారీ, 2 బొలెరో వాహనాలు, 74 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం

### అక్రమ దందాలకు పాల్పడితే రౌడీ షీట్ పి డి యాక్ట్ నమోదు చేస్తా

### డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, మార్చి 25:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని ఆంధ్రకు తరలిస్తున్న ముఠాను, ఒక లారీ 2బొలోరాలు, 74 క్వింటాళ్ల బియ్యాన్ని అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు మంగళవారంవెల్లడించారు. స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులో రూరల్ పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండ గా, ఒక లారీ, బొలెరో వాహనం అనుమానాస్పదంగా నిలిచి ఉండటంతో తనిఖీ చేసేందుకు వస్తున్న పోలీసులను చూసి నిందితులు పారిపోగా డ్రైవర్ దేవరకొండ అమ్మోరును పట్టుకొని, వాహనాలు పరిశీలించగా 66 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉండటంతో వాహనాలను స్టేషన్ కు తరలించి విచారించగా పల్నాడు జిల్లా దాచేపల్లికి చెందిన మందపాటి నరసింహారావు, మందపాటి నరేందర్, మాదినేటి చంద్రశేఖర్, అప్పారావుల ఆధ్వర్యంలో తెలంగాణలో పలు ప్రాంతాలలో తక్కువ రేటుకు బియ్యం కొనుగోలు చేసి పిడుగురాళ్లలోని కోళ్ల ఫారాలకు, కృష్ణపట్నం పోర్టు ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారని తెలిపారన్నారు. ఈ కేసులో చంద్రశేఖర్ నరేందర్ లను అదుపులోకి తీసుకోగా మిగిలిన నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మరొక సంఘటనలో నాగార్జునసాగర్ సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ఈనెల 21న అనుమానాస్పదంగా వస్తున్న బొలెరో వాహనాన్ని పాప ఎందుకు ప్రయత్నించగా భారీ కేడ్లను ధ్వంసం చేస్తూ పారిపోయేందుకు ప్రయత్నించడంతో పట్టుకుని అందులో ఉన్న నిందితులు పల్నాడు జిల్లాకు రెంటచింతలకు చెందిన నెమలి నాగిరెడ్డి,



మధులను అదుపులోకి తీసుకొని వాహనాన్ని పరిశీలించగా, 22 బస్తాలలో 8 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఉండటంతో స్టేషన్ కు తరలించి లోతుగా విచారణ చేపట్టగా రెంట చింతలకు చెందిన నారాయణ, ఓంకార్ రెడ్డి, అనుముల మండలం చలకుర్తి కి చెందిన సైది రెడ్డి, నెల్లికల్ కు చెందిన శ్రీధర్ రెడ్డి లు ముఠాగా ఏర్పడి పిడిఎస్ బియ్యం దందా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రెండు ఘటనలను చాకచక్యంగా చేదించిన మిర్యాలగూడ రూరల్ సీఐ పి. నాగదుర్గాప్రసాద్, సాగర్ సిఐ బీసన్న, ఎస్ఐలు లక్ష్మయ్య, సంపత్, ఏఎస్ఐ గురునాథం, సిబ్బంది సురేష్, నాగేంద్ర, జావీద్, సతీష్ బాబు, నరసింహలను ప్రత్యేకంగా అభినందించారు. పిడిఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, రౌడీ షీట్, పిడి యాక్ట్ నమోదు చేస్తామని డిఎస్పీ హెచ్చరించారు. అక్రమ దందాను కట్టడి చేస్తున్న కేటుగాళ్లు ప్రజా రవాణా వాహనాలను వినియోగించుకొని పోలీసుల కళ్ళు కప్పి అక్రమ దందాలకు పాల్పడుతున్నారన్నారు. అక్రమ దందాలపై నిరంతరం పోలీస్ నిఘా ఏర్పాటు చేసి అణచివేస్తామని హెచ్చరించారు.

# దేవరకొండ లో పంచాంగాన్ని ఆవిష్కరించిన డేరం భాస్కర శర్మ

### బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కోసం 51 వేల రూపాయల విరాళం

### రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ అభ్యుదయ సంఘం గౌరవ అధ్యక్షులు దేరం భాస్కర శర్మ



దేవరకొండ మార్చి 25 వార్త మిర్రర్ బ్రాహ్మణ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణ అభ్యుదయ సంఘం గౌరవ అధ్యక్షులు దేరం భాస్కర శర్మ అన్నారు. మంగళవారం బ్రాహ్మణ దేవరకొండ నియోజకవర్గం ఆధ్వర్యంలో నూతన సంవత్సర ఉగాది పంచాంగాన్ని స్థానిక కోదండ రామాలయంలో ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి బ్రాహ్మణ నియోజకవర్గ సంఘం అధ్యక్షుడు కురుమేటి రవి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దినదిన పరివర్తమానంగా 15 సంవత్సరాలుగా పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమాలు దేవరకొండ లో నిర్వహిస్తూ ఐక్యతను చాటుతున్నారని తెలిపారు. బ్రాహ్మణ సంఘ భవనముకు



తనవంతుగా ఆర్థిక సహాయం అందించాలని తెలిపారు ఒక తాటిపై నిలిచి స్థానిక ఎమ్మెల్యే ద్వారా భవన నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వంశీకృష్ణ శర్మ గౌరవ అధ్యక్షులు సురభి కృష్ణమూర్తి శర్మ కే రవి ప్రసాద్ శర్మ అధ్యక్షులు కార్యా నిర్వహణ అధ్యక్షులు జి.భాస్కర శర్మ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ శర్మ కార్యదర్శి గాదె కిషోర్ శర్మ ఉపాధ్యక్షులు చంద్రశేఖర శర్మ సాయి విశ్వనాథ శర్మ ఉప కోశాధికారి శ్రీనివాస శర్మ సహాయ కార్యదర్శి గంప శశి కుమార్ ప్రచార కార్యదర్శి కే ఉమాశంకర్ శ్రీకాంత్ శర్మ సాంస్కృతిక కార్యదర్శి సుబ్బయ్య శర్మ మీడియా కార్యదర్శి గాదె గిరిధర్ రావు ఈటూరి రజనీకాంత్ కార్యవర్గ సభ్యులు దేరం జయప్రకాష్ శర్మ సతీష్ శర్మ చింతలపల్లి వెంకటేశ్వర శర్మ చెరుకుపల్లి శ్రీనివాస్ శర్మ పవన్ శర్మ సురభి ప్రభాకర శర్మ చెరుకుపల్లి అజయ్ శర్మ వైద్యల ప్రవీణ్ కుమార్ శర్మ తదితర బ్రాహ్మణ కార్యవర్గ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యమాలను పక్కదారి పట్టించాలని చూస్తే సహించేదే లేదు:

– బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఓబీసీ మోర్చా రాజు నేత

కల్వకుర్తి మార్చ్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బిల్లు పాస్ అయిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకొని కేంద్ర ప్రభుత్వం మీద నెట్టివేయాలని చూస్తుందని దీన్ని ఎట్టి పరిస్థితుల సహించేది లేదని బిజెపి రాష్ట్ర నాయకులు రాజు నేత మండిపడ్డారు. గత 50 సంవత్సరాలుగా బీసీల కోసం నిరంతరంగా పోరాటం చేస్తున్న గౌరవ ఎంపీ ఆర్ కృష్ణయ్య మీద కొంతమంది పగటి వేషగాల చేత విమర్శలు చేపించడమే పనిగా కాంగ్రెస్ పార్టీ పెట్టుకుందని దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, యావత్ బీసీ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలి ఎందుకంటే భారత రాజ్యాంగం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు నిర్ణయాధికారాన్ని పూర్తిగా రాష్ట్రాలకే కట్టబెట్టింది ఆర్టికల్ 243 డి 6 ప్రకారం రాష్ట్రాలకు పూర్తి అధికారాన్ని ఇచ్చింది కానీ కేంద్ర ప్రభుత్వం మీద బురద జల్లడం కోసం కేంద్ర ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకున్నట్టు కనబడుతుంది. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతం పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దాన్ని నిలబెట్టుకోకుండా కేంద్రం మీద నెట్టివేయాలని చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 20 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ లో కేటాయిస్తాం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ 11 వేల కోట్లు మాత్రమే ఎందుకు కేటాయించింది అని అడిగారు. బీసీల పట్ల ప్రతినిత్యం విషయం చెబుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొంతమందిని అడ్డం పెట్టుకొని బీసీలు ఐక్యంగా ఉండకుండా బీసీల పోరాటాలను పక్కదారి పట్టించేలా కాంగ్రెస్ పార్టీ చేస్తుందని మండిపడ్డారు . విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెంచడం విషయం ఉమ్మడి జాబితాలోనిదని దానిమీద కేంద్ర ప్రభుత్వం నిర్ణయాధికారం తీసుకోవాల్సిన అవసరం ఉందని మాట్లాడుతున్న నాయకులు మరి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచే పూర్తి అధికారం రాష్ట్రాలకే ఉందనే విషయం మర్చిపోతున్నారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యా ఉద్యోగాలలో బీసీలకు 27% రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీల పక్షాన నిలబడ్డ ఏకైక పార్టీ అని గుర్తు చేశారు. ముస్లిం బీసీలను 10 శాతంగా చూపిస్తూ అసలైన బీసీలను 46 శాతం అని ఇద్దర్నీ కలిపి 56% చూపించారు.మరి ముస్లింలకు ఇంతకుముందే నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారు, అలాంటప్పుడు బీసీలలో రిజర్వేషన్లను మళ్లీ ముస్లింలకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు.



కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీల నిజమైన జనాభా 56% నిగ్గు తేల్చాలి. ముస్లిం జనాభాతో సంబంధం లేకుండా బిల్లులను ప్రవేశపెట్టాలి. ఇంతకముందే ముస్లింలకు ప్రత్యేకంగా నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారు వాటిని రద్దుచేసి స్థానిక సంస్థలలో 22 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను వాటికి కలిపి, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లలో రెండు శాతం మాత్రమే పేదలు ఉన్నారని, వారికి ఇచ్చిన పది శాతం లో రెండు శాతం తీసివేసి మరో ఎనిమిది శాతాన్ని కూడా బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చేలా కలిపి మొత్తంగా 37% గా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఎలాంటి కోర్టు కేసులు, వివాదాలకు తావు లేకుండా కల్పించే అవకాశం ఉందని వివరించారు.అయినా కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేయడమే లక్ష్యంగా ప్రతి సందర్భంలో కేంద్ర ప్రభుత్వం మీద విమర్శలు చేయడం పనిగా పెట్టుకుందని రాజు నేత తెలిపారు.



## పడమటి భక్త ప్రసన్నాంజనేయస్వామి దర్శనం మహాభాగ్యం

### - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి మార్చ్ 25 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తిలోని కైలాస గుట్ట వద్ద పడమటి భక్త ప్రసన్నాంజనేయస్వామిని తన పుట్టినరోజున స్వామి నీ దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం మహాభాగ్యంగా భావిస్తున్నానని, దేవాలయ అభివృద్ధికి సహకారం తప్పకుండా అందిస్తానని అన్నారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పురం శేఖర్ రెడ్డి, బావద్ల మధు, కుడుముల శేఖర్ రెడ్డి,వెన్న చేర్లల సురేష్ గౌడ్, సుద్రం వీరారెడ్డి, కలిగిరి బాలయ్య,వీ రెడ్డి మధుసూదన్ రెడ్డి, వి. అంతయ్య సాగర్, మేకల శ్రీనివాసు, పురం మహేశ్వర్ రెడ్డి, కూకుడాల మల్లేష్, కే. అంజన్ రెడ్డి (విశ్వహిందూ పరిషత్) తిరుపతి రెడ్డి, వీరమల్ల పాండు, రాఘవేందర్ గౌడ్, మేధమోని కృష్ణయ్య, ప్రతాపరెడ్డి, వేణుగోపాల్ ( అర్చకులు) తదితరులు పాల్గొన్నారు.



### డా, ర్యాకల శ్రీనివాస్ కు దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణకు ప్రత్యేక ఆహ్వానం

### ఆహ్వాన పత్రాన్ని అందించిన బీబీనగర్ మండల కురుమ సంఘం నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్

బీబీనగర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు శ్రీ దొడ్డి కొమరయ్య 98వ జయంతి సందర్భంగా 03-04- 2005 తేదీన శ్రీ దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని. ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు బీబీనగర్ మండల కురుమ సంఘం నాయకులు అందజేశారు.



## కోర్టు విధులు భాహిష్కరించి

## నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు

దేవరకొండ మార్చి 25 వార్త మిర్రర్ :

దేవరకొండ కోర్టులో న్యాయవాదులు విధులు భాహిష్కరించి న్యాయవాది ఇజ్రాయెల్ ను దారుణంగా హత్య చేసిన దుండగుని కఠినంగా శిక్షించాలి కోర్టు విధులు భాహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తూ అనంతరం పట్టణంలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అడ్వాకెట్ యాక్ట్ ను తీసుకవచ్చి, న్యాయవాదులకు వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో గాజుల ఆంజనేయులు, షోకత్ అలీ, ముస్తక్ అహ్మద్, రాములు, ఉమామహేశ్వర్, రమేష్,సురేష్,రియాజ్, శ్రీనివాస్, అశోక్, రవి, ఎర్ర కృష్ణ, కిషన్, జగదీశ్వర్, యాదయ్య, శ్రీనివాస్, గణేష్, ఆంజనేయులు, రమేష్, సాయి, వెంకటేష్,శంకర్,సురేష్,రాజకుమార్ తదితరులు న్యాయవాదులు పాల్గొన్నారు.



### వేసవికాలంలో త్రాగునీటి, ఎం జి ఆర్ ఎస్, ఆస్తిపన్నుల వసూలు పట్ల అధికారులు గ్రామ కార్యదర్శులు శ్రద్ధ చూపాలి

### జడ్పి సిఇఓ ప్రేంకరణ్ రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 25:-( వార్త మిర్రర్) ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఎన్. ప్రేంకరణ్ రెడ్డి మిర్యాలగూడ మండల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎపియంలతో వేసవికాలంలో త్రాగునీటి సరఫరా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, ఆస్తిపన్నుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్, మే నెలలో త్రాగునీటికీ ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా ప్రజలకు అందించాలన్నారు. నీటిని వృధా చేయకూడదని తెలిపారు. పశువులను, వాహనములు కడుగుటకు మిషన్ భగీరథ నీళ్లు ఉపయోగించరాదన్నారు. గ్రామాలలో వీధి నల్లాలకు ఆన్ ఆఫ్ బిగించాలన్నారు. నీటి కరువు వచ్చే సూచనలున్న గ్రామాలలో రైతుల నుండి వ్యవసాయ అద్దె బోర్లు స్వీకరించుటకు సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ త్రాగునీటి నిర్వహణకు మిర్యాలగూడ మండలంలో 30 గ్రామములలో డిఎంఎఫ్టి గ్రాంట్ నుండి రూ. 21.50 లక్షలతో మంజూరు చేసిన పనులు వేగవంతంగా పూర్తి చేసి గ్రామాలలో నీటికి ఇబ్బంది లేకుండా ప్రజలకు త్రాగునీరు సరఫరా అందించాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు. ఉపాధి హామీ పనులు కేవలం ఎనిమిది గ్రామాలలో మాత్రమే నిర్వహిస్తున్నారని వరి కోతలు పూర్తయిన తర్వాత ఉపాధి హామీ పనుల్లో కూలీల శాతం పెంచాలని టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీ నర్సరీలలో మొక్కలు టార్గెట్ ప్రకారంగా పెంచాలన్నారు. ఆస్తిపన్ను 92 శాతం వసూలు చేసినారని, మిగిలిన ట్యాక్స్ ఈ నెల 31వరకు వసూలు చేసి ఆన్లైన్ చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో తాగు నీటి అవసరాలు తీర్చాడానికి జిల్లా కలెక్టర్ ఎండిఎఫ్ కింద సుమారు రూ. 5.10 కోట్లు కేటాయించారని ఆయన తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో ఆస్తి పన్ను సమావేశంలో ఎం.శేషగిరిశర్మ, డివిజనల్ పంచాయతీ అధికారిరాఘవరావు, మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్, డిప్యూటీ ఈఈ వెంకట్ రెడ్డి, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ ఉమామహేశ్వరి ఏఈ పంచాయతీ రాజ్ వరలక్ష్మి, ఏఈ గ్రిద్సుస్మిత, సింధు, ఉపాధి పథకం ఎపిఒ ఎం.కళావతి పాల్గొన్నారు.



## న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

### సీనియర్ న్యాయవాది ఆలేటి యాదగిరి సాగర్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

చంపాపేటలో జరిగిన న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను తీవ్రంగా ఖండిస్తు, న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, సీనియర్ న్యాయవాది ఆలేటి యాదగిరి సాగర్ డిమాండ్ చేశారు. హత్యలకు పాల్పడుతున్న హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో అనేక మంది న్యాయవాదులు హత్యలకు గురవుతుండడం శోచనీయమని, ఈ విషయంలో ప్రభుత్వాలు సరైన చొరవ చూపకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. న్యాయవాదులందరూ ఐక్యంగా నిలబడి న్యాయవాదుల రక్షణ చట్టం కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలను న్యాయపరంగా ఎదుర్కోవాలని హత్యలు చేయడం పరిష్కారం కాదని పేర్కొన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం కోసం జరిగే పోరాటంలో న్యాయవాదుల సంఘాలన్నీ ఏకం కావాలని అన్నారు.



## రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి నీ కలిసిన శ్రీరామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 25... ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యుడు వై.వి సుబ్బారెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్.



## కప్ప పహాడ్ శ్రీ వెంకటేశ్వర స్వామినీ దర్శించుకున్న ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 24 ...

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కప్ప పహాడ్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణమహోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవం వేడుకలకు ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు పీసీసీ మాజీ కార్యదర్శి మరియు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాధ రెడ్డి ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల రవీంద్ర రెడ్డి ఆదిబట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, పాండురంగా రెడ్డి, సతీష్ గౌడ్, సికిందర్ రెడ్డి, రమేష్, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## శ్రావణ నక్షత్రం సందర్భంగా తిరు కళ్యాణోత్సవం

కాప్రా,వార్త మిర్రర్,మార్చి 25:శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం శ్రావణ నక్షత్రం సందర్భంగా తిరుకల్యాణోత్సవం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన యంసాని వెంకటేష్,పద్మ దంపతులకు ఆలయ పురోహితులు వేద ఆశీర్వచనం చేశారుస్వామి వార్ల శేష వస్త్రాన్ని సమర్పించారు.ఈనెల 31 సోమవారం శ్రీ రామనవమి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని యంసాని దంపతులు ప్రకటించారు.ఆలయ కమిటీ అధ్యక్షులు కాసం వెంకట హరి కార్యదర్శి యంసాని శ్రీనివాస్ దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి టి.సంతోష్ కుమార్,ఆలయ ట్రస్ట్ సభ్యులు లక్ష్మీనారాయణ యంసాని రవి,గుబ్బ రామచంద్రం,కంసాని నరసింహ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మార్చి 28 న కలెక్టరేట్ వద్ద ధర్నా

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపు....



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి, (ఏలే భాస్కర్)... ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మార్చి 28న జిల్లా కలెక్టరేట్ ముందు జరుగు ధర్నా లో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య లు పిలుపునిచ్చారు. మంగళవారం సుందరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి నెలలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలో మార్చి ఒకటి నుండి పది వరకు పలు బృందాలుగా పట్టణ వ్యాప్తంగా వివిధ ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో వచ్చిన ప్రధాన సమస్యలు పట్టణ అభివృద్ధి ప్రణాళికా ప్రకారం జరగకుండా ప్రజాప్రతినిధుల ఇష్టారాజ్యంగా అభివృద్ధి జరిగిన ప్రాంతాలపై మరింత నిధులు కేటాయించడం విలీన శివారు ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా అభివృద్ధికి దూరంగా వేయడం జరిగిందని అన్నారు. విలీన ప్రాంతాల్లో వార్డు కార్యాలయానికి వెళ్లడం కూడా రోడ్లు లేని దుస్థితి ఉందన్నారు. పానగల్లు పెద్ద బండ విలీన ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ప్రస్తుతం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో పడిన గుంతలు వెంటనే పూడ్చి సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు కతాల గూడెం పానగల్లు పెద్ద బండ చర్లపల్లి ఎస్టి కాలనీ శేషమ్మ గూడెం తదితర స్మశాన వాటికల లో మౌలిక వసతులు కల్పించకుండా వదిలి వేయడంతో ఆక్రమణలకు గురవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుల పాఠశాల ,ఆర్టీసీ కాలనీ, బొట్టుగూడా లలో ఉన్న స్ట్రామ్ వాటర్ పెద్ద డ్రైనేజీలపై స్లాబులు వేసి వరదనీరు రోడ్లపైకి రాకుండా చూడాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక జీవనోపాధి కోసం పట్టణాలకు వలసలు వచ్చి అద్దె ఇండ్లలో జీవిస్తూ సొంతింటి కల కోసం వేలాదిమంది ప్రభుత్వాలకు దరఖాస్తులు పెట్టుకొని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇల్లు లాటరీ ద్వారా ఎంపికైన వారికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని చేసిన వాగ్దానం వెంటనే అమలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు అర్హత కలిగిన ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేయించాలని కోరారు గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని పేదలకు అమలవుతున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పట్టణ ప్రాంతాల్లో అమలు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి పట్టణ పేదలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.2018 సంవత్సరం నుండి ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వితంతువులు, వికలాంగులు వృద్ధులు , ఒంటరి మహిళలు వృత్తిదారులు పట్టణంలో దాదాపు 2500 మంది ఉన్నారని వారికి ఆసరా పెన్షన్ అందకపోవడంతో కుటుంబాలు గడపడం ఇబ్బందిగా ఉన్నదని అర్హత కలిగి దరఖాస్తు చేసుకున్న వారందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారుఈ విలేకర్ల సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, గాదె నరసింహ, భూతం అరుణ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు




## మాజీ ప్రధాని వాజ్పేయి శతజయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలి.... బిజెపి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 25 ...భారతీయ జనతా పార్టీ మెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు ఆదర్శ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీ ఆదేశాల మేరకు రాబోయే రోజులలో జరగబోయే భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పై శతజయంతి ఉత్సవాల కార్యక్రమాలు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమాల కోసం డివిజన్లో ముఖ్యమైన సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, హాజరై వాజ్పాయ్ శత జయంతి ఉత్సవాలు ఒకే దేశం ఒకే ఎన్నికలు రెండు కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించి వారి మద్దతు కూడా కట్టాలని పార్టీలకతీతంగా విస్తృతంగా ప్రచారం చేయాలని మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. వాజ్పేయి దేశానికి చేసిన సేవలు దేశభక్తి అంకితభావం నిస్వార్థ సేవకుడగా చిరస్మరణీయులుగా సూర్యచంద్రులు ఉన్నంతకాలం వాజ్పేయి పేరు నిలబడుతుందని మేకల సారంగపాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకట్ల హరి, కన్వీనర్ కందడి నాగేశ్వర్ రెడ్డి, దిశా కమిటీ మెంబర్ శారద మల్లేష్, అసెంబ్లీ కో కన్వీనర్ రాజేష్ నయ్యర్, సీనియర్ నాయకులు రవీందర్, నరేష్ మాదిగ,నీలం శ్రీనివాస్ ముదిరాజ్,అంజన్న, రాజేశ్వరి, శ్రీనివాస్,మంజుల,రామకృష్ణ, ఓబీసీ శ్రీను,వరుణ్ యాదవ్,,గోపి, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రాసిపెట్టుకోండి.. లక్ష దాటేస్తా.. తొడగొడుతున్న పసిడి..!

1990లో అంటే 35 ఏళ్ల కిందట.. కిలో బంగారం మూడులక్షలకు అటూఇటూ ఉండేది. అప్పట్లో దాంతో మారుతీ కారు కొనుక్కోవచ్చు. 2005లో కిలో బంగారం ఏడులక్షలకు పెరిగింది. టాటా ఇన్నోవా ధరకు ఇది ఈక్వల్. 2019లో అదే కిలో బంగారంతో బేసిక్ మోడల్ కారు కొనుక్కునేవాళ్లం. ఇప్పుడైతే కిలో బంగారం కోటి రూపాయలకు దిగువకు చేరింది. మరో పదేళ్లు ఆగితే.. కిలో పసిడి ధరకు రోల్స్ రాయిస్ హైఎండ్ కారే కొనొచ్చు. బంగారం ధరల దూకుడు గురించి అడిగితే.. సెబీ ఎకనమిక్ అడ్వైజర్ ఏ.కే. మంథన్ చెప్పిన ఎగ్జాంపుల్ ఇది. మరి.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న పసిడి ధరలకు స్పీడ్ బ్రేకర్లు పడతాయా..?



## పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కి బడంగ్పేట్ భాజపా నేతల ఘన సన్మానం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 25 ...

రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ రూరల్ నూతన అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భాజపా అధ్యక్షులు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో జిల్లా పార్టీ మరింత బలపడాలని, అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి భాజపా పూర్తిగా అంకితభావంతో పని చేస్తుందని ఈ సందర్భంగా భాజపా నేతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ దేశంలోనే కాదు, తెలంగాణలో కూడా బలంగా ఎదుగుతున్నది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర అధ్యక్షుడు మార్గదర్శకంలో, పార్టీలోని ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త ఒక కుటుంబ సభ్యుల్లా కలిసి పని చేయాలి. జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం మా ప్రథమ కర్తవ్యం. భాజపా శ్రేణులు ప్రజలకు మరింత చేరువై, పార్టీ ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి. భవిష్యత్‌లో రాష్ట్రమంతా భాజపా కండువా కప్పుకునేలా పని చేయాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి, మంగపతి నాయక్, జగదీశ్వర్ రాజు, మోర మహేందర్, సామ సుధాకర్ రెడ్డి, శ్రీరామచంద్రమూర్తి, వేణుగోపాల్, సైదులు, బంగారు రాహుల్, రాజేందర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, జి మల్లేష్, శ్రీధర్, అంగల శ్రీనివాస్, భరత్ ముదిరాజ్, బంగారు సాహిల్, శరత్ చంద్ర, శివ కుమార్, తిరుమలేష్, శివ ప్రసాద్ తదితర భాజపా రాష్ట్ర, జిల్లా, కార్పొరేషన్ నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని, నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆధ్యాత్మిక సాధనలో సహనమే కీలకం!



వార్త మిర్రర్ (తిరుమల శంకర్) రాయికల్ మార్చి 25

ఆధ్యాత్మిక సాధనలో ఓర్పు చాల అవసరం. ఈ రోజు జపం లేదా పూజ చేసి 'భగవంతుడు కనపడలేదు లేదా నా పూజ కి ఫలితం రాలేదు' అనుకోవడం తప్పు. మనం ఒక పరీక్ష రాసి వాటి ఫలితాల కోసం ఎంత నిరీక్షణ గా ఉంటామో భగవంతుని విషయం లో కూడా అంతే నిరీక్షణ గా ఉండాలి అంటారు పెద్దలు.అసలు భగవంతుని గురించి మాట్లాడాలి అన్నా లేదా ఒక చర్చ జరగాలి అన్నా మనకి ఎంతో పూర్వజన్మ సుకృతం ఉండాలి. ఒక బీజాక్షర మంత్రం జపం లేదా ఒక సుందరకాండ పారాయణ చేసినా దాని ఫలితం మనకి వెంటనే కనపడవచ్చు లేదా మన పాపరాసి భస్మం అయ్యేదాకా దాని ఫలితం మనకి రాకపోవచ్చు. మన పాపరాసి ఆ పారాయణతో భస్మం కావచ్చు. అది మన కంటికి కనపడదు. ఉదాహరణకి ఒక వంద శాతం పాపం ఉంటే అందులో 80 శాతం భస్మం అయ్యీ 20 శాతం మాత్రమే మన కర్మ మనం అనుభవించవచ్చు . ఆ 20 శాతం అనుభవవిచడానికీ మనం అమ్మో ఎంత కష్టం వచ్చిందో అనుకుంటాము. కానీ భగవంతఁడు మనకి మంచి చేశాడు అనుకోము. మన పాపపుణ్యాలను మనం చూడలేము.మన నిత్యఅనుష్ఠానం చేసుకుంటూ వెళ్లడమే, అన్నీ ఆ ఈశ్వరుడు చూసుకుంటాడు అన్న భరోసాతో ముందుకు వెళ్ళాలి . మనం ఒక మీట (బటన్ ) నొక్కితే ఎలా అయితే లైట్ వెలుగుతుంది అన్న నమ్మకంతో ఉంటామో అలాగే మనకి తప్పకుండ అమ్మవారు తప్పకుండ మనకి దర్శనం ఇస్తారు.మనకి కావాల్సింది నమ్మకం. ఎంత పెద్ద మంత్రాలూ లేదా ఎన్ని సంవత్సరాలు చేశామా అన్నది కాదు. ఎంత భక్తి గా చేసాము అనేది భగవంతుడు చూస్తాడు. ఆర్భాటం చెయ్యవలసిన అవసరం లేదు.ఏది ఏమయినా ప్రతి మనిషిలో జీవుడు ఎలా ఉన్నదో అలాగే దేముడు కూడా ఉన్నాడు- మన లోపల ఉన్న అమ్మని చూస్తే చాలు. సర్వం శ్రీకృష్ణార్పణమస్తు తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి

## గుడ్ న్యూస్.. తగ్గిన బంగారం, వెండి ధరలు.. 24 క్యారెట్లపై ఎంత తగ్గిందంటే..

బులియన్ మార్కెట్‌లో గత కొంతకాలం నుంచి పసిడి, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. వాస్తవానికి, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి. బులియన్ మార్కెట్‌లో గత కొంతకాలం నుంచి పసిడి, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయి. కనీవినీ ఎరుగని రీతిలో బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.. వాస్తవానికి, అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి.. ఒక్కోసారి ధరలు పెరిగితే.. మరికొన్నిసార్లు తగ్గుతుంటాయి.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. 26 మార్చి 2025 బుధవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.81,840, 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.89,280 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,00,900 లుగా ఉంది. దేశీయంగా బంగారం 10గ్రాములపై రూ.10, వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. అయితే.. ప్రాంతాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.



## కాంగ్రెస్ విధేయుడిని కోల్పోయాం: కే ఎల్ ఆర్ ఇజ్రాయిల్ పార్థివదేహంపై పార్టీ జెండా ఉంచిన నేతలు

### తుమ్మలూరు నివాసంలో నివాళులు అర్పించిన హస్తం శ్రేణులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( సంగిశెట్టి ధనుంజయ్ నేత ) ..మార్చి : 25 ...

కాంగ్రెస్ పార్టీ విధేయుడు, సీనియర్ నాయకులు ఎర్రబాపు ఇజ్రాయిల్ ను కోల్పోవటం వ్యక్తిగతంగా, పార్టీకీ తీరని లోటని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తుమ్మలూరు నివాసంలో ఇజ్రాయిల్ పార్థివదేహానికి పూల మాలలు వేసి.. కాంగ్రెస్ జెండా ఉంచి కేఎల్ఆర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి ఇజ్రాయిల్ అన్నారు.కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని లక్ష్మారెడ్డి ప్రార్థించారు.క్రిస్టియన్ సంప్రదాయం ప్రకారం జరుగుతున్న అంతిమయాత్రలో కేఎల్ఆర్ పాల్గొన్నారు.ఇజ్రాయిల్ కు నివాళులు అర్పించిన వారిలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళా నేతలు తదితరులు ఉన్నారు.